## గిప్పడే మాట మార్చితే ప్రజలకు ఏంజేత్తరు?



వర్ధన్నపేట: ఎన్నికలకు ముందే మాట మారుస్తున్న కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వస్తే ప్రజలకు ఏంజేత్తరు? రేవంత్‌రెడ్డి మాటలు చూస్తే వారు ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు కూడా ఎక్కడా గ్యారెంటీ కనిపిస్తలేదు. ఇప్పటికే ప్రజలు కాంగ్రెస్‌ను నమ్ముతలేరు. రైతుబంధు విషయంలో ప్రజలకు నమ్మకం పూర్తిగా పోయింది. కేసీఆర్ రైతులు, అన్ని వర్గాల ప్రజలకు మంచి చేస్తున్నడు. కాంగ్రెస్ వస్తే వాళ్లే కొట్టుకునే సరికి సరిపోయేటట్టు ఉన్నది. మంచి పాలన, రాష్ట్ర అభివృద్ధి, రైతు సంక్షేమం, అన్నివర్గాల ప్రజలు మంచిగ ఉండాలంటే కేసీఆర్ సారే మళ్లా ముఖ్యమంత్రి కావాలె. కాంగ్రెస్ చెప్పే మాటలు, ఇచ్చే హామీలను ప్రజలు నమ్మి వాళ్లకు ఓట్లు వేయరు.

**- నీలం శ్రవన్, వర్ధన్నపేట**

## కాంగ్రెస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మరు



వర్ధన్నపేట: కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలను ప్రజలు ఎవరూ నమ్మరు. రైతుబంధు పైసలు ఒకసారి రైతులకు, కౌలురైతులకు ఇస్తామని చెప్పిండ్లు. రైతుకు ఇస్తే, కౌలురైతుకు రాదు, కౌలురైతుకు ఇస్తే రైతుకు రాదని రేవంత్‌రెడ్డి చెప్పడం సరికాదు. ఇయ్యాలంటే రైతులకు మాత్రమే ఇయ్యాలె. అంతే కానీ ఎవరికో ఒక్కరికే ఇస్తామని ఎన్నికలకు ముందే మాట మార్చారు. వారి మాటలను రైతులు నమ్మే పరిస్థితి లేదు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు లేదు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులే ఎవరికి వారే వారి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నరు. రేపు తెలంగాణ వాళ్ల చేతులకు పోతే ఆగమైతది. అందుకని రైతులు, ప్రజలు కాంగ్రెస్‌ను ఏమాత్రం నమ్మరు.

**- మునుకుంట్ల సాంబయ్య, రైతు, వర్ధన్నపేట**



## మోసపోతే.. గోస పడుతం

### డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

ఐనవోలు, నవంబర్ 28: కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మిమోస పోతే గోస పడుతామని డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రం, కొండపర్తి గ్రామాల్లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. కారు గుర్తు ఓటు వేసి భారీ మెజార్టీలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. తెలంగాణ ఎదుగుదలను ఓర్వలేని కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణ ఆగం చేయడానికి మాయమాటలు చెబుతున్నాయని తెలిపారు. ప్రజలు జాగ్రత్తగా ఉండి, తెలంగాణ రాబంధుల చేతిలో పడకుండా కాపాడుకోవాలంటే, బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు, ఎంపీపీ మార్నేని మధుమతి, వైస్ చైర్మన్ తంపుల మోహన్, మండల రైతుబంధు సమితి కోఆర్డినేటర్ సంపత్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ జయపాల్, సొసైటీ వైస్ చైర్మన్లు చందర్‌రావు, బాబు, సర్పంచులు కుమారస్వామి, రాజమణి, ఎంపీటీసీ కల్పన పాల్గొన్నారు.



ప్రచారంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని, ఎంపీపీ మధుమతి

## దేవన్నపేటలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

హసన్‌పర్తి, నవంబర్ 28: గ్రేటర్ 55, 65 డివిజన్ల పరిధిలోని కోమటిపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్ గెలుపు కోసం గ్రామ అధ్యక్షులు నమిడ్ల రవి, పోలెపెల్లి రాజు మైఖేల్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్లు జక్కుల రజితా వెంకటేశ్వర్లు, గుగులోత్ దివ్యరాణీ రాజునాయక్ హాజరయ్యారు. ఆత్మ డైరెక్టర్ పంజాల భూపాల్‌గౌడ్, పాక్స్ డైరెక్టర్లు పోగుల రమేశ్, చుంచు విజేందర్, మాజీ సర్పంచ్ చుంచు రవి, మాజీ ఎంపీటీసీ మార్త, 55, 65 డివిజన్ ఇన్‌చార్జి కరుణాకర్, సూరం వాసుదేవరెడ్డి, 55వ డివిజన్ మాజీ యూత్ నాయకులు నమిడ్ల అరుణ్, నమిడ్ల రవీందర్, సతీశ్ పాల్గొన్నారు.



దేవన్నపేటలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## క్రీడల్లో ఎస్వీఎస్ విద్యార్థుల ప్రతిభ

హసన్‌పర్తి, నవంబర్ 28: విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని ఎస్వీఎస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎర్రబెల్లి తిరుమల్‌రావు అన్నారు. ఈనెల 24, 25 తేదీల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులకు హనుమకొండలోని జేఎన్ఎస్‌లో పలు క్రీడా పోటీలు నిర్వహించారు. భీమారంలోని ఎస్వీఎస్ కళాశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారని తెలిపారు. ఆయా విద్యార్థులను ఆయన జ్ఞాపికలు అందజేసి అభినందించారు. క్రీడలపై ఎస్వీఎస్ కళాశాల పోత్సహిస్తుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్, డైరెక్టర్లు, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.



విద్యార్థులకు జ్ఞాపికలు అందజేస్తున్న చైర్మన్ తిరుమల్‌రావు



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఆరూరి రమేశ్



పర్వతగిరి: గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అరూరి

# బీఆర్ఎస్‌కే ప్రజల మద్దతు

- ఆలోచించి ఓటు వేయాలి
- పార్టీ అభ్యర్థి అరూరి రమేశ్
- 43వ డివిజన్‌లో ప్రచారం
- బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

కరీమాబాద్, నవంబర్ 28: ప్రజలకు అండగా నిలిచిన సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు మద్దతుగా ఉన్నారని బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్ అన్నారు. మంగళవారం 43వ డివిజన్‌లోని పలు కాలనీల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ వస్తే కరెంటు కష్టాలు తప్పవని, అభివృద్ధి, సంక్షేమం కుంటుపడుతుందని చెప్పారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. అనంతరం పలు పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. డివిజన్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



అరూరి రమేశ్‌ను శాలువాతో సత్కరిస్తున్న ఓటర్లు, నాయకులు

### కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి..

పర్వతగిరి: కాంగ్రెస్ నుంచి పార్టీ ఏనుగల్ గ్రామ అధ్యక్షుడు గిద్దె దయాకర్‌రెడ్డి, దమ్మిశెట్టి రాజు, గడ్డం వెంకన్న మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే అరూరి రమేశ్ గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలు నచ్చక బీఆర్ఎస్‌లో చేరినట్లు వారు చెప్పారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయినపెల్లి యుగేందర్‌రావు, యూత్ అధ్యక్షుడు గూడ నరేందర్‌వర్మ, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దమ్మిశెట్టి నర్సింగం, మాజీ ఉప సర్పంచ్ గుండారపు సతీశ్‌రావు, నల్లపు అశోక్, సుదాకర్, అరిగెల రామకృష్ణ పాల్గొన్నారు.

# 'అరూరి'ని భారీ మెజార్టీతో గెలిపించాలి

కాశీబుగ్గ, నవంబర్ 28: బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని వర్ధన్నపేట డివిజన్ల ఫోరం అధ్యక్షుడు నెరేళ్ల రాజు పిలుపునిచ్చారు. మంగళవారం 3వ డివిజన్‌లోని కొత్తపేట అధ్యక్షుడు బొచ్చు రాజు ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ అరూరి చేసిన అభివృద్ధిని చూసి ఆదరించాలని కోరారు. ఇసంపల్లి శ్రీనివాస్, బింగి మధుసూదన్, కొండ కుమారస్వామి, నాగవరపు సుధాకర్, లంక రాజగోపాల్, నేరెళ్ల భిక్షపతి, తిరుపతి, ఇసంపెల్లి సంజీవ, సుదర్శన్, రమేశ్, దాసు, బాబురావు, రవి, నూతి తిరుపతి, ఇందూరి రంజిత్, మచ్చేందర్, నరేందర్, సోనబోయిన కుమారస్వామి, సదిరం కుమార్ పాల్గొన్నారు. కాగా, 3వ డివిజన్ పైడిపల్లి అధ్యక్షుడు పండుగ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వరంగల్ పీఏసీఎస్ చైర్మన్ ఇట్యాల హరికృష్ణ, జిల్లా నాయకులు ఎల్లావుల కుమార్‌యాదవ్, జన్ను అనిల్‌కుమార్, కోడం కిషోర్, లింగం కోటి, జన్ను ఉల్లాస కర్ణాకర్, లింగం సాంబమూర్తి, జన్ను రాంబాబు, జన్ను సారంగపాణి, లింగం కోటిలింగం, వీర యాకుబ్, చిలుక ప్రభాకర్, శ్రీనివాస్, జన్ను రాజయ్య పాల్గొన్నారు. నగరంలోని 14వ డివిజన్ బాలాజీనగర్‌లో సమన్వయ కమిటీ పత్రి రాజపోషాలు, సుభాష్, గంధం గోవిందు, పస్తం యాదగిరి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షురాలు ఎల్లావుల లలితా కుమార్ యాదవ్ మాట్లాడారు. గంధం హితేశ్, పత్రి యాకస్వామి, పరమేశ్వర్, గంధం కిషోర్, తూర్పాటి సంపత్, కొండపల్లి రమేశ్, కుమారస్వామి, మోటం సురేశ్, పస్తం సాంబయ్య, రాజేశ్ పాల్గొన్నారు. కాగా, నగరంలోని 14వ డివిజన్ సుందరయ్యనగర్, బాలాజీనగర్‌లో డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహా ఇంటింటా ప్రచారం, బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్పొరేటర్ తూర్పాటీ సులోచనా సారయ్య, తూర్పాటి సారంగపాణి, కరంచంద్, సుధాకర్, పస్తం రాములు, జంపయ్య, సిరిగిరి కనకయ్య, రాంచందర్, పస్తం రవిప్రసాదు, గంధం కొమ్మాలు, కొండపల్లి బాలకిశోర్ పాల్గొన్నారు.



కాశీబుగ్గ: కొత్తపేటలో ప్రచారం చేస్తున్న నేరెళ్ల రాజు



కాశీబుగ్గ: ప్రచారంలో లలితాకుమార్ యాదవ్



నయీంనగర్: కార్పొరేటర్ రజితా వెంకటేశ్వర్లు ప్రచారం



పర్వతగిరి: వడ్లకొండలో ప్రచారం

### కోమటిపల్లిలో..

నయీంనగర్: నగరంలోని 55వ డివిజన్‌లోని కోమటిపల్లిలో కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం చేశారు. డివిజన్ అధ్యక్షుడు రవీందర్, పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎన్.రవి, సీనియర్ నాయకులు పి.రమేశ్, అరుణ్, రవీందర్ పాల్గొన్నారు.

### వడ్లకొండలో..

పర్వతగిరి: మండలంలోని వడ్లకొండలో మంగళవారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అమడగాని రాజు యాదవ్ నేతృత్వంలో ర్యాలీ, ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పార్టీ యూత్ అధ్యక్షుడు బైరి మహేశ్, కర్నిళ్ల దుర్గారావు పాల్గొన్నారు.